# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 23 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 23-4 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత

-మిగతా 2 లో




## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

మజ్లిస్, బీజేపీ మధ్యే పోటీ
భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు

-మిగతా 2 లో



## సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

జెట్ ఫైటర్లతో ఘనంగా స్వాగతించిన సౌదీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి

-మిగతా 2 లో

# జపాన్‌లో సీఎం బిజీ బిజీ

హిరోషిమాను సందర్శించిన సీఎం బృందం

-అణుదాడి మృతులకు శ్రద్ధాంజలి
-మహాత్మా గాంధీ విగ్రహాన్ని పూలమాలవేసి నివాళి
-హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్
అటామిక్ బాంబ్ డోమ్ సందర్శన

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని

-మిగతా 2 లో





## హిందువులు లక్ష్యంగా ఉగ్రదాడి

-కర్నాటక టూరిస్టులపై పాశికంగా కాల్పులు
-వెళ్ళి మోడీకి చెప్పండని టెర్రరిస్టుల హెచ్చరిక

**శ్రీనగర్, ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో మంగళవారం ఉగ్రవాదులు టూరిస్టులను టార్గెట్ చేస్తూ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దాడిని ప్రధాని నరేంద్రమోడీ సహా అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్


-మిగతా 2 లో

## సివిల్స్ తుది ఫలితాలు విడుదల

ఫస్ట్ ర్యాక్ సాధించిన శక్తి దూబె
పలుర్యాంకులతో ఎన్నికైన తెలుగుతేజాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏఢాది ఫిబ్రవరిలో యూపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్‌సి సెప్టెంబర్

-మిగతా 2 లో






## ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి పనిచేయండి

భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

-మిగతా 2 లో



## భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

-ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి
-రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి

**జయపుర,**
భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చామని వాన్స్ స్పష్టం చేశారు. మీరు ఇలాగే చేయాలని అని పాఠాలు చెప్పడానికి మేం రాలేదని కూడా స్పష్టం చేశారు. రాజస్థాన్ రాజధాని

-మిగతా 2 లో

# మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం

కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

- అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకున్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కేటీఆర్ హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-మిగతా 2 లో

## తెలంగాణలో మండే ఎండలు

45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి

-మిగతా 2 లో

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు.మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

# జపాన్‌లో సీఎం బిజీ బిజీ

(మొదటి తరువాయి)

సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు-బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు-గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ర్ మొబిలిటీ-, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు.

# హిందువులు లక్ష్యంగా ఉగ్రదాడి

(మొదటి తరువాయి)

ఖండించారు. దాడికి పాల్పడినవారిని ఖచ్చితంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు హోం మంత్రి అమిత్ షా ఘటనా స్థలానికి బయలుదేరారు. అయితే, పక్కా ప్లాన్ ప్రకారమే ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు టూరిస్టులపై దగ్గర నుంచి కాల్పులు జరిపారు. పేరు, మతం అడుగుతూ, ఐడెంటిటీ- కార్డులు చెక్ చేస్తూ చంపేశారు. ఈ దాడికి సంబంధించిన భయంకరమైన నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన ఒక వ్యక్తిని కాల్చి చంపిన తర్వాత, -టెర్రరిస్టులు అతడి భార్యతో మాట్లాడుతూ.. 'మోడీకి వెళ్లి ఈ విషయం చెప్పు' అని అన్నాడు. ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాడు. శివమొగ్గకు చెందిన కుటుంబం సెలవుల్లో కాశ్మీర్ విహారయాత్రకు వెళ్లింది. మంజునాథ్ అతడి భార్య పల్లి, కొడుకుతో కాశ్మీర్ లోయకు వెళ్లారు. దాడికి సంబంధించిన విషయాలను పల్లవి వివరించారు. మేము ముగ్గురం – నేను, నా భర్త మరియు మా కొడుకు – కాశ్మీర్‌కు వెళ్ళాము. ఇది మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో జరిగిందని నేను అనుకుంటున్నాను. మేము పహల్గామ్‌లో ఉన్నాము. అతను నా కళ్ళ ముందు అక్కడికక్కడే మరణించాడని కన్నీటి పర్యంతమైంది. ఇది ఇప్పటికీ చెడు కలలా ఉందని అన్నారు. దాడి జరిగిన వెంటను స్థానికులు తమకు సాయం చేయడానికి వచ్చారని పల్లవి చెప్పింది. తనను ముగ్గురు స్థానికులు రక్షించినట్లు- చెప్పారు. దాడిలో హిందువుల్ని లక్ష్యంగా చేసుకున్నారని ఆమె వెల్లడించారు. ముగ్గురు నలుగురు వ్యక్తులు మాపై దాడి చేశారు. నా భర్తను చంపారు, నన్ను కూడా చంపేయాలని టెర్రరిస్టులతో నేను అన్నాను. వారిలో ఒకడు, నేను నిన్ను చంపను, వెళ్లి మోడీకి ఈ విషయం చెప్పండని అన్నాడు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఒక పోస్ట్‌లో దాడిని ఖండించారు. బాధితులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి సాయం చేస్తామని, అండగా నిలుస్తామని అన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి పనిచేయండి

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

(మొదటి తరువాయి)

జైపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అలా జరిగింది. తక్కువ వేతనాలకు కార్మికులను అందించే దేశంగా భారత్‌ను గత ప్రభుత్వాలు చూశాయి. విమర్శలు చేశాయి. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వం ఇదే. మోదీకున్న ప్రజామోద రేటింగ్‌లు నాకు అసూయ కలిగించేలా ఉన్నాయి. ఇదే విషయాన్ని మోదీ వద్ద ప్రస్తావించాను. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధించిన తరుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న వాన్స్ వాణిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయి. ట్రంప్-మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగని నేను భావిస్తున్నాను. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్‌మ్యాప్‌గా మారనుందని వాన్స్ అన్నారు. అమెరికాతో పాటు- భారత్ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటు-న్నారు. మన రెండు దేశాల భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష. ఇక భారత శిల్పాకళా నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. భారత్.. చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైంది. భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినది. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు.

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి తరువాయి)

రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది.. పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

## సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ-వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానుని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.

## సివిల్స్ తుది ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

20 నుంచి 29 తేదీ వరకూ మొయిన్స్ నిర్వహించింది. మొయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.

## తెలంగాణలో మండే ఎండలు

(మొదటి తరువాయి)

ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది. రేపటు÷-నంచి 3 రోజుల పాటు- 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

## మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం

(మొదటి తరువాయి)

తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.

## తెలుగు పంచాంగం 23/4/2025,బుధవారం



**సూర్యోదయం- సూర్యాస్తమయం**
**సూర్యోదయం:** ఉదయం 5:58 AM
**సూర్యాస్తమయం:** సాయంత్రం 6:30PM
**చంద్రోదయం - చంద్రాస్తమయం**
**చంద్రోదయం:** రాత్రి 2:26 AM
**చంద్రాస్తమయం:** మధ్యాహ్నం 1:15 PM
**తిథి**
**దశమి:** ఏప్రిల్ 22 సాయంత్రం 6:13 PM నుండి ఏప్రిల్ 23 సాయంత్రం 4:43 PM వరకు
**ఏకాదశి:** ఏప్రిల్ 23 సాయంత్రం 4:43 PM నుండి ఏప్రిల్ 24 మధ్యాహ్నం 2:32 PM వరకు
**నక్షత్రం**
**ధనిష్ఠ:** ఏప్రిల్ 22 మధ్యాహ్నం 12:44 PM నుండి ఏప్రిల్ 23 మధ్యాహ్నం 12:07 PM వరకు
**శతభిష:** ఏప్రిల్ 23 మధ్యాహ్నం 12:07 PM నుండి ఏప్రిల్ 24 ఉదయం 10:49 AM వరకు
**అశుభ సమయాలు**
**రాహుకాలం:** మధ్యాహ్నం 12:14 PM నుండి 1:48 PM వరకు
**యమగండం:** ఉదయం 7:32 AM నుండి 9:06 AM వరకు
దుర్ముహూర్తం: ఉదయం 11:49 AM నుండి మధ్యాహ్నం 12:40 PM వరకు
**శుభ సమయాలు**
**అమృతకాలం:** ఉదయం 4:01 AM నుండి 5:31 AM వరకు

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా కాన్వోకేషన్ డే వేడుకలు.



**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కాన్వోకేషన్ డే ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అలాగే గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభచూపి సీట్లు సాధించిన 21 మంది విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల హెచ్ఎం ఎన్.సి. యల్లయ్య మాట్లాడుతూ.. పుట్టపాక పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో కృషి చేసినట్లు చెప్పారు. గత ఏడాది గురుకుల ఎంట్రన్స్ లో పుట్టపాక పాఠశాల నుంచి 31 మంది విద్యార్థులు సీట్లు సాధించగా, ఈ ఏడాది 21 మంది విద్యార్థులు సీట్లు సాధించినట్లు తెలిపారు. మరికొంతమంది విద్యార్థుల పేర్లు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నట్లు చెప్పారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## టీయూడబ్ల్యుజె (ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక



**షాద్ నగర్, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో టీయూడబ్ల్యుజె (ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని ఈ రోజు ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాఫిషియల్ జర్నలిస్ట్ కమిటీ రాష్ట్ర కన్వినర్ గుడుపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీనన్న), రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులుగా నర్సింహా (ఎన్‌టీవీ) అధ్యక్షుడిగా, సలీం (వన్‌టీవీ), శ్రీనివాస్ (స్టూడియో 18), శివ (సీవీఆర్ టీవీ) ఉపాధ్యక్షులుగా, ఫయాజ్ (బిగ్ టీవీ) ప్రధాన కార్యదర్శిగా, విష్ణు (సిక్స్ టీవీ), రాజు (మెగా టీవీ), సాబెర్ (ఏఎన్ఎన్ టీవీ) సంయుక్త కార్యదర్శులుగా, రజ్జాక్ (మున్సిఫ్ టీవీ) కోశాధికారిగా ఎన్నికయ్యారు.

## సివిల్స్‌లో ర్యాంక్ సాధించిన షాద్ నగర్ యువతి




**షాద్ నగర్, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సి) పరీక్షల్లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌కు చెందిన ఓ విద్యార్థిని ప్రతిభ చూపింది. షాద్ నగర్ టీచర్స్ కాలనీకి చెందిన రాఘవేందర్ రావు (రఘు) కుమార్తె ఇంద్రార్చిత సివిల్స్‌కు కష్టపడి సిద్ధమై, తాజాగా విడుదలైన ఫలితాల్లో 739వ ర్యాంక్‌ను సాధించింది. పట్టుదలతో చదివి ర్యాంక్ సాధించిన ఈ యువతి పై షాద్ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలోనే కాక, దేశవ్యాప్తంగా మెరుగైన ఫలితాన్ని సాధించడం ఆమెకు ప్రత్యేకతగా నిలిచింది.

## రోజు రోజుకు పెరుగుతున్న బీసీ సైన్యం

**-ఇందిరానగర్‌లో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ నియామకం**

**చౌదరిగూడ, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీని మండల మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నియమించారు.అదే విధంగా పరూఖ్‌నగర్ మండలంలోని దేవునిపల్లి గ్రామంలో బీసీ సేన జిల్లా యువత అధ్యక్షుడు శివ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ బీసీ సేన అధ్యక్షుడు గౌరవనీయ బర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ - "గ్రామ స్థాయిలో మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బీసీ సామాజికవర్గంలో అద్భుతమైన మార్పు సాధ్యమవుతుంది. ప్రతి బీసీ మహిళ సమాజ మార్పుకు చైతన్యంగా నిలవాలి" అని అన్నారు.ఈ సందర్భంగా




రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షుడు గౌరవనీయ పసుపుల ప్రశాంత్ (షాద్‌నగర్) మాట్లాడుతూ %-% "ఇందిరానగర్ గ్రామ మహిళా కమిటీ బలంగా ఏర్పడటం ద్వారా బీసీ మహిళలు సామాజికంగా, రాజకీయంగా మరింత ముందుకు రావడానికి ఇది వేదికగా నిలుస్తుంది" అని అన్నారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్, యువజన జిల్లా కార్యదర్శి దేశముని శివ, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, శాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్, భూషణ్ నరేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, ఫరూఖ్‌నగర్ మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ,టౌన్ మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి,సుగిరి శారద గౌడ్, ప్రచార కార్యదర్శి చేరుకు మమత, మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్, అసెంబ్లీ యువజన అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మల్కాపురం రవి, చెన్న బాలరాజ్ పాల్గొన్నారు.అలాగే స్రవంతి, అందే పుష్పమ్మ, ప్రచార కార్యదర్శి ఏలూరు వసంత, హాజీపల్లి గ్రామ మహిళా అధ్యక్షురాలు సింగారం సరళ తదితర మహిళా నాయకులు పాల్గొని కమిటీకి అభినందనలు తెలిపారు.ఇందిరానగర్ గ్రామంలో బీసీ సేన మహిళా విభాగం బలపడటం ద్వారా, బీసీ హక్కుల సాధన మరింత దృఢంగా కొనసాగుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు..

## ఘనంగా షాహిద్ మహేందర్ గౌడ్ 20వ వర్ధంతి



**మంచాల, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నక్సల్ తూటాలకు ఎదురొడ్డి ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడిన షాహిద్ మహేందర్ గౌడ్ వర్ధంతి సందర్భంగా తాళ్లపల్లి గూడ గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ భావాలతో నిండిన ప్రజానాయకుడికి కుటుంబ సభ్యులతో పాటు పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు నివాళులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ అధ్యక్షత వహించగా, తాళ్లపల్లి గూడ బూత్ అధ్యక్షుడు దేప. సంతోష్ రెడ్డి సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగి రెడ్డి లచ్చి రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు బోసుపెల్లి ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు దన్నే బాషయ్య, మారగోని శ్రీశైలం,జిల్లా కౌన్సిల్ సభ్యులు చివిరల పాండు, జిల్లా నాయకులు పాండాల జంగయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు కొంగర జనార్దన్ రెడ్డి, అరుణ్, కొండలు ముదిరాజ్, పొడిశెట్టి ప్రకాశ్, మెందు వెంకటరెడ్డి, సత్తి రెడ్డి, ఆలూరు శేఖర్ రెడ్డి, పొలమోని బిక్షపతి, ముత్యం రెడ్డి, మాజీ ఎంపిటిసి కోయగూర సత్తమ్మ, ఐలయ్య యాదవ్, ఆశయ్య, మహిళా మోర్చా నాయకురాలు జయశ్రీ, మండల నాయకులు బండి రాజు గౌడ్, యాట రమేష్ ముదిరాజ్, మండల ఎస్సీ మోర్చా నాయకులు జోగు శంకరయ్య, యాదగిరి రెడ్డి, కృష్ణ, సురేష్, కొప్పు మహేష్, శ్రీను, సందీప్, నవీన్, గౌర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.


## అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి..**
**- అందరి ఆమోదయోగ్యంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం**



**వలిగొండ,ఏప్రిల్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారింది అందుకే భూ భారతి తీసుకొచ్చాం అని పేర్కొన్నారు. ఇక, నలుగురు వ్యక్తులు చేసిన చట్టమే ధరణి.. ధరణి పోర్టల్ అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని ఆరోపించారు. భూ భారతి చట్టం అందరి ఆమోదయోగ్యంతో చేశామని తేల్చి చెప్పారు. మే 1వ తేదీ నుంచి 28 జిల్లాలోని ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసుకుని అమలు చేస్తాం అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇక, రాష్ట్రంలో భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ భూమీ పట్టాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు.. కానీ, వీఆర్ఓ వ్యవస్థ రద్దు చేశాడు అని మండిపడ్డాడు. అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూ భారతి పోర్టల్ వాళ్ల ప్రతి ఒక్కరు సులభంగా భూ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. ఈ అవగాహన సదస్సుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎంఎల్ఏ వేముల వీరేశం, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీమా నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ కు ఎంపికైన గోకమళ్ళ ఆంజనేయులు



**వంగూర్,ఏప్రిల్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని తిప్పరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోకమళ్ళ ఆంజనేయులు మంగళవారం విడుదల చేసిన సివిల్స్ ఫైనల్ ఫలితాల్లో 934 ర్యాంకు సాధించారు నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆంజనేయులు కష్టపడి చదివి ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ర్యాంకు సాధించడం పట్ల తిప్పరెడ్డిపల్లి గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు ఆంజనేయులు గ్రామంలోని యువతకు ఆదర్శంగా నిలిచారని గ్రామస్తులు ప్రశంసించారు.ద

## బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**గులాబీ జెండా పట్టాలి వరంగల్ బిఆర్ఎస్ బహిరంగ సభ జయప్రదం చేయాలి.**
**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గులాబీ దళం.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈ నెల 27న వరంగల్ జరుగబోయే బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించిన జమండ్లపల్లి 2,3వ వార్డు అధ్యక్షులు అంబాల గోవర్ధన్, మారగాని సురేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బండి ఇందిరా వెంకన్న గౌడ్, జుజ్జూరి వెంకటస్వామి,మండల క్రాంతికుమార్, రావుల యాకయ్య,బందెల వెంకన్న,శేనిగరపు కుమార్ , గణపరపు సైదులు,లేతకుల గోపి,షరీఫ్, మారగాని మురళి,ముంజల ప్రభాకర్, గొర్రె అనిల్,గొర్రె ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభకు ముమ్మర ఏర్పాట్లు



**కద్తాల్, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మక్త మాదారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభకు సంబంధించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈనెల 27న వరంగల్‌లో జరగనున్న భారీ బహిరంగ సభ కోసం గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ కద్తాల్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ మరియు డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్త దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా తెలంగాణ ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని విమర్శించారు. రైతు భరోసా పథకం కింద మార్చి 31లోపు ప్రతి రైతు ఖాతాలో నిధులు జమ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీలకే పరిమితమై అమలులో విఫలమైందని అన్నారు. ప్రజలు తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. అనంతరం గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి, బహిరంగ సభకు భారీగా కార్యకర్తలు, నాయకులు 27న ఉదయం కద్తాల్ మండల కేంద్రానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, ఉప సర్పంచ్ బొప్పిడి గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు జనిల్ కుమార్, మహేందర్, ఎర్ర రామకృష్ణ, ప్రశాంత్, రమేష్, సురేష్, కొప్పు కృష్ణ, సత్యనారాయణ, బండి నాగేష్, చంద్రయ్య, శ్రీను, ఆంజనేయులు, నరేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు

**వనపర్తి,ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లాలో మొత్తం 12,150 మంది విద్యార్థులు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ పరీక్షకు హాజరు కాగా ఇందులో మొదటి సంవత్సరము బాల బాలికలు 6457 మంది,ఇంటర్ రెండవ సంవత్సరము 5693 మంది విద్యార్థులు పరీక్ష రాశారు కాగా నేడు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వనపర్తి విద్యార్థులు ప్రతిభ చూపారు ఇంటర్ మొదటి సంవత్సరంలో 59.17 శాతం మంది పాసయ్యారు. 6450 మంది పరీక్ష రాయగా 3820 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండవ సంవత్సరం ఇంటర్లో 66.89 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఇంటర్ రెండవ సంవత్సరము 5694 మంది పరీక్ష రాయగా 3809 మంది ఉత్తేత సాధించారు.

# తాగునీటి కోసం తండ్లాట



**రాజాపేట,ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని కొండ్రెడ్డి చెరువులో తాగునీటి సమస్య నెలకొంది. బిందెడు నీటి కోసం పబ్లిక్ నల్లాల వద్ద మహిళలు పడిగాపులు కాస్తున్నారు గ్రామానికి తాగునీరు అందించే బోర్ల మోటార్లు చెడిపోవడంతో పాటు మూడు రోజులకు ఒకసారి వచ్చే మిషన్ భగీరథ నీళ్లు సరిపోడ రాకపోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు గ్రామ పంచాయతీ అధికారులు చెడిపోయిన బోరు మోటార్లకు మరమ్మతులు చేపట్టి తాగునీటి ఇబ్బంది తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం




**వెల్దండ, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామంలో, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా గత నాలుగేళ్లుగా విధులు నిర్వహించిన వెంకట్ రెడ్డి బదిలీపై వెళ్లనున్న సందర్భంగా ఘన సన్మానాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పాఠశాల విద్యార్థులు, యువకులు, ఉపాధ్యాయ బృందం కలిసి ఆయన సేవలను గుర్తించి శాలువాతో సన్మానించారు. వెంకట్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాయితి విజయకుమార్ రెడ్డి



**కల్వకుర్తి, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ పిలుపు మేరకు అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ మరియు గాంధీ శాంతి సందేశాన్ని గడపగడపకు చేరవేయాలని పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలు చేశారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు అందజేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ బలహీన వర్గాల వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని, తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, ఫ్రీ బస్ సౌకర్యం, సన్న బియ్యం పథకం, రాజీవ్ వికాస పథకం, కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షుడు కాయి తి విజయకుమార్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటకి తీయటం కోసం, నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ సంప్రదించండి.
అన్ని వేళాల మీతో పాటు ఉంటుంది.
ఈమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# పచ్చదనం పరిరక్షణకు పచ్చదారే మార్గం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్

## -ఒక పచ్చ ఆలోచన పదేళ్ల పయనం




**హైదరాబాద్, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రకృతిలో ప్రతిచూపూ మనిషికి సందేశమే. ఒక వృక్షం మౌనంగా నిలిచి, శ్వాస ఆపకుండా జీవమిస్తే మనిషి చేతులు కదిలించకపోతే నిశ్శబ్ద విపత్తే. మానవ అభివృద్ధి పేరుతో ప్రకృతి చీకటి బిందెల్లో మునిగిపోతున్న ఈ యుగంలో గ్రీన్ ఉద్యమాలే ఆశాకిరణం. అటువంటి ఆశాకిరణాల మధ్య ఒకదానికి ప్రత్యేకత ఉంది. దాని పేరు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సిజిఆర్). 2010లో ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి సంకల్పంతో రూపుదిద్దుకున్న ఈ సంస్థ %–% భావోద్వేగానికి కాదు, ఆచరణకి కట్టుబడిన ఉద్యమం. పర్యావరణ పరిరక్షణ అనేది నినాదం కాదు జీవనశైలి కావాలని నమ్మిన ఉద్యమం. మొక్కల నాటుడు నుంచీ విద్యార్థుల చైతన్య పరంపరల వరకు, విత్తన బంతుల చల్లర జాతీయ పర్యావరణ పోరాటాల వరకు ప్రతి దశలో ఈ ఉద్యమం పచ్చదనం విత్తనాలు చల్లి పల్లె నుంచి ప్రదేశ దాకా వ్యాపించింది. ఆది నుంచే సామూహిక చైతన్యాన్ని మార్గంగా చేసుకున్న ఈ సంస్థ, అదే స్థాపన సంవత్సరంలో పదివేల విద్యార్థులతో తొలిపదం వేసింది. తరువాతి ఏడాది మెదక్ జిల్లాలో ఒకేరోజు పది లక్షల మొక్కలు నాటి జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించింది. ఇది కేవలం మొక్కలే కాదు భావి భూమికి బహుమానంగా ఇచ్చిన అభయం. ఈ ఉద్యమం తన నడకలో పిల్లల్ని భాగస్వాములుగా చేస్తూ%ా% పాఠశాలల ప్రాంగణాలను పచ్చదన మోడలుగా మార్చింది. చిన్నారుల చేతుల్లో ప్రకృతి సంకేతాలు వెలిగించాలనే సంకల్పమే విత్తన బంతుల రూపంలో అమలైంది. గత పదహారేళ్లలో 14 లక్షల విత్తన బంతుల తయారీ ద్వారా మట్టిని మల్లెమాల చేస్తూ వన్యప్రాంతాల్లో జీవం నింపుతోంది. చిన్న చేతులు చేసిన ఈ చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పుల దారులు కావచ్చు అన్న నమ్మకానికి నిదర్శనం ఈ




ప్రయోగం. పర్యావరణ పరిరక్షణ పిల్లలచేతుల్లోనే ఉండాలన్న భావనతో యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం రూపకల్పన జరిగింది. 13 జిల్లాల 266 పాఠశాలల్లో అమలవుతోన్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రకృతిపట్ల బాధ్యతను నాటుతోంది. గాలి, నీరు, భూమి వంటి మూలవనరుల పరిరక్షణకు సరైన దిశ చూపుతోంది. విద్యాసంస్థల భాగస్వామ్యంతో రూపొందించిన ఎర్త్ సెంటర్ అలయన్స్, పాఠశాలలకే పర్యావరణ పరిశోధనల వేదికలుగా నిలుస్తోంది. హైదరాబాద్ సమీపంలోని అన్మాస్‌పల్లిలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రం ఎర్త్ సెంటర్, విద్యార్థుల ప్రకృతి అన్వేషణకు ప్రత్యక్ష నిదర్శనంగా మారింది. ప్రకృతిని చూస్తూ నేర్చుకునే తరగతుల దిశగా ఈ కేంద్రం అడుగులు వేస్తోంది. ప్రకృతిని ప్రేమించే బాలల కోసం గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన బాలచైతన్య కేంద్రాలు కూడా ఈ ఉద్యమానికి స్ఫూర్తికే నిదర్శనం. పిల్లల్లో పర్యావరణపట్ల మమకారం పెంపొందించడమే కాక, నైతికత, సహజ జీవన పద్ధతులవైపు దారితీస్తున్నాయి. ప్రకృతిపై సమగ్ర అవగాహన కల్పించాలనే లక్ష్యంతో రూపొందించిన ఈస్ట్రన్ ఘాట్స్ ఎన్విరాన్మెంట్ ఔట్‌లుక్ నివేదిక, ఢిల్లీలో ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా విడుదల కావడం జాతీయ దృష్టిని ఈ ఉద్యమం వైపు తిప్పించింది. కేంద్ర పర్యావరణ శాఖకు అందజేసిన నివేదిక, తూర్పు కనుమల పరిరక్షణకు మార్గనిర్దేశకంగా నిలిచింది. ఇంకా, పర్యావరణంపై అవగాహన కల్పించే పుడమి పత్రిక, బాలలకు కథలు, బొమ్మలు, పజిల్స్ రూపంలో శాస్త్రీయ విజ్ఞానం అందిస్తోంది. ఇది చదువు మేళవించిన చైతన్య యాత్ర. 'అక్షర వృక్షాలు', 'పర్యావరణ ప్రాణపదం', 'జియోస్పిరిట్' వంటి పుస్తకాలు పాఠకులలో చైతన్యం నింపుతున్నాయి. రాజకీయ నాయకులకు గ్రీన్ మేనిఫెస్టో అందించడం ద్వారా విధాన స్థాయిలో మార్పుకు వేదికగా మారుతోంది. పర్యావరణ పరిరక్షణ అనే పదం, పుస్తకాల గూళ్లలోంచి బయటికొచ్చి, ప్రజల దైనందిన జీవితాల్లో భాగమవాలంటే ఉద్యమం ఆచరణాత్మకంగా సాగాలి. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఈ సత్యాన్ని నడకల్లో చూపుతోంది. 15 ఏళ్ల నిరంతర చైతన్యంతో ఇది ఒక ఉద్యమం కాదు ఒక సంస్కృతి. భావితరాలకు పచ్చభవిష్యత్తు అందించాలన్న సంకల్పమే దీని బలం. ఈ పచ్చదారిలో మరెన్నో అడుగులు వేయాలని మనసారా కోరుదాం.

# అర్హులైన వారిని మాత్రమే ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి

## -అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి ఆదేశం

**వనపర్తి,ఏప్రిల్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
ఎటువంటి ఒత్తిడిలకు లోను కాకుండా అర్హులైన వారిని మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఎంపీడీవోలు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని జనాభా ప్రకారం గా మండలానికి గ్రామానికి మునిసిపాలిటీ వారిగా ఎన్ని వస్తాయో



సంబంధిత శాసన సభ్యులు వాటి జాబితాను అందజేయడం జరిగింది అన్నారు. బుధవారం ఉదయం అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ కమిటీలు సమావేశం నిర్వహించి జాబితా ప్రకారం సంబంధిత గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి వివరాలు నిర్ణీత ప్రొఫార్మా లో పొందుపరిచి ప్రత్యేక అధికారికి అందజేయాల్సి ఉంటుందన్నారు. జాబితా అందుకున్న ప్రత్యేక అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి జాబితాలో ఉన్న వారి ఇండ్లను పరిశీలించి నిజంగా అర్హుడా కాదా అనేది నిర్ధారించి తుది జాబితా సమర్పించాల్సి ఉంటుందన్నారు. స్క్రూటినీ ప్రక్రియ ఏప్రిల్ 30 లోపు పూర్తి కావాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడానికి వీలులేదని అలా జరిగితే సంబంధిత ప్రత్యేక అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి.హౌజింగ్ పర్వతాలు, డి. ఈ . విటోభ, ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి తో 30 రోజుల్లో భూ సమస్యల పరిష్కారం

-భూధార్ కార్డుల మంజూరితో రెవిన్యూ చట్టంలో నూతన ఒరవడి
-గ్రామస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం
-1000 మంది సర్వేయర్ల తో పాటు విఆర్ఓ ల నియామకం
-వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి




**రేవల్లి,ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంతో భూ సంభంధిత సమస్యలు 30 రోజుల్లో పరిష్కారం అవుతాయాని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ప్రతి రైతు భూమికి భూ దార్ కార్డులను ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్డులో భూమి కి సంభందించిన అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయన్నారు.మంగళవారం గోపాల్ పేట, రేవల్లి, ఏదుల మండలాలలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి అయన హాజరై మాట్లాడారు. గత బి అర్ యస్ ప్రభుత్వ హాయంలో భూ సమస్యలను పరిష్కరించకపోగా 18 లక్షల ఎకరాలకు సంబంధించిన భూ దస్త్రాలను మాయం చేసి కాజేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు అదే వీటిని ప్రశ్నించిన రైతులపై కేసులు బనయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు నేడు అలాంటి ఇబ్బంది ఏమీ లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు వీఆర్వో వ్యవస్థ గ్రామాలలో భూ ఆక్రమణలకు పాల్పడేందుకు ఇబ్బందులు అవుతాయని గ్రహించిన గత పాలకులు విఆర్ఓ వ్యవస్థను రద్దు చేయడం జరిగిందన్నారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించబోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు నిరుపేదలు సైతం ఎమ్మెల్యే ఎంపీ ముఖ్యమంత్రి మంత్రులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో నేడు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు గ్రామస్థాయిలోని నిరుపేద విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించేందుకు ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్బులను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు అన్నదాతలు పండించిన వరి పంటను చివరికించే వరకు కొనుగోలు చేసేందుకు ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని దళారుల మాటలు నమ్మకుండా కొనుగోలు కేంద్రాలలోనే వారి ధాన్యాన్ని విక్రయించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జాయింట్ కలెక్టర్ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఆయా మండలాల తాసిల్దారులు, గోపాల్ పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యసిల్లారెడ్డి రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాడల పర్వతాలు, శివన్న బాదేపల్లి సురేష్ గౌడ్, సురేందర్, సుఖేందర్ రెడ్డి, జానకి రాముడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## ఇంటర్ ఫెయిల్.. మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య

**భువనగిరి,ఏప్రిల్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఇంటర్ ఫెయిల్ అవ్వడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు రాసాల అరవింద్ యాదవ్ (17) భువనగిరి శ్రీ వైష్ణవి కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. నేడు ప్రకటించిన ఫలితాలలో ఫెయిల్ అవ్వడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అరవింద్ మృతిచెందరంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

## బొమ్మ హెలికాప్టర్ కేసు

-పదేళ్ల బాలుడి వినూత్న చర్య




**సంగారెడ్డి, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి మండల కేంద్రంలో ఓ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. జాతరలో కొనుగోలు చేసిన బొమ్మ హెలికాప్టర్ పనిచేయకపోవడంతో, పదేళ్ల బాలుడు పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసిన సంఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వివరాల్లోకి వెళితే, కంగ్టి మండలానికి చెందిన వినయ్ రెడ్డి అనే పదేళ్ల బాలుడు, తన తాతతో కలిసి అమ్మమ్మ ఊర్లో జరుగుతున్న జాతరకు వెళ్లాడు. జాతరలో 3 వందల రూపాయలు పెట్టి బొమ్మ హెలికాప్టర్‌ను ఎంతో ఇష్టంగా కొనుగోలు చేశాడు. ఇంటికి వచ్చి ఆ బొమ్మతో ఆడినప్పుడు అది ఎగరకపోవడంతో నిరాశ చెందాడు. మరుసటి రోజు తిరిగి జాతరకు వెళ్లి బొమ్మను మార్చుకుని కొత్త హెలికాప్టర్ తెచ్చుకున్నా, అది కూడా పనిచేయలేదు. ఇదే పరిస్థితి మూడోసారి కూడా ఎదురుకావడంతో విసుగెత్తిపోయిన వినయ్ రెడ్డి, చివరికి నేరుగా కంగ్టి పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. తన సమస్యను ఎస్‌ఐకి వివరించి, బొమ్మ హెలికాప్టర్ పనిచేయకపోవడం వల్ల డబ్బులు వృథా అయ్యాయని, షాపు యజమాని డబ్బులు తిరిగి ఇవ్వలేదని ఫిర్యాదు చేశాడు. బాలుడి ఫిర్యాదును సీరియస్‌గా స్వీకరించిన పోలీసులు వెంటనే స్పందించారు. ఓ కానిస్టేబుల్‌ను జాతర స్థలానికి పంపి విచారణ చేపట్టాలని ఆదేశించారు. అయితే, పోలీసులు అక్కడికి చేరే సమయానికి బొమ్మల షాపు యజమాని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. తరువాత, బాలుడి తాతను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మాట్లాడిన ఎస్‌ఐ, వినయ్ రెడ్డికి నచ్చజెప్పి ఇంటికి పంపించారు. ఈ సంఘటన స్థానికంగా ఆసక్తికర చర్చకు దారితీసింది.

## యాదాద్రి జిల్లాలో పోలీస్ డ్రోన్ వచ్చేసింది... ఇక నేరగాళ్లకు చుక్కలే





- నేటి నుంచి డ్రోన్ ద్వారా పెట్రోలింగ్
- పైలెట్ ప్రాజెక్టుగా భువనగిరి
- వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ రాహుల్రెడ్డి

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** : శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా డ్రోన్ ద్వారా పెట్రోలింగ్ నిర్వహించనున్నామని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు ఎస్పీ కంకణాల రాహుల్రెడ్డి తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో తొలిసారిగా డ్రోన్ ద్వారా పెట్రోలింగ్ నిర్వహించేందుకు భువనగిరి పట్టణ శివారు ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు.


అదనపు ఎస్పీ రాహుల్రెడ్డి

డ్రోన్ను ప్రయోగాత్మకంగా ఎగురవేశారు. డ్రోన్ ద్వారా పరిశీలించి బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వ్యక్తులను పట్టుకు న్నారు. ఈ సందర్భంగా అదన పు ఎస్పీ మాట్లాడుతూ.. విజి బుల్ పోలీసింగ్, సత్వర స్పందన, టెక్నాలజీకి.. ఈ మూడింటికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలి పారు. ప్రతి ఏరియాలో బ్లూ కోల్ట్స్, పెట్రోకార్, సైకిల్ పెట్రోలింగ్తో పాటు డ్రోన్ ద్వారా పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తొలుత భువనగిరి పట్టణ శివారు ప్రాంతాల్లో డ్రోన్లను ప్రయోగించి ఎటువంటి కార్యకలాపాలు కొనసాగుతున్నాయో పరిశీలిస్తామన్నారు. టెక్నాలజీ ద్వారా సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు.

## దేవరకొండ ఐసిడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**దేవరకొండ, ఏప్రిల్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఐసిడీఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని చీమలకుంట తండా, ముదిగొండ, రత్యతండ, గొట్టుముక్కల, షేర్‌పల్లి తండా అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మూడు నుండి ఐదు సంవత్సరాల వయసున్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి, ఆటపాటల ద్వారా విద్యాబోధన, మేధోశక్తి అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలపై తల్లులకు



అవగాహన కల్పించారు. చిన్నారుల మానసికాభివృద్ధిలో ప్రీ స్కూల్ కార్యక్రమాలు ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. పిల్లలతో క్రియాత్మకంగా వ్యవహరించడం, వారిలో సంస్కారాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ డి. చిట్టెమ్మ, అంగన్వాడీ టీచర్లు విజిత, రమణ, కైక, సుజాత, పద్మ, శాంతాబాయి,తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






# విద్య పేరుతో నిలువు దోపిడి.!

-కార్పొరేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం
- అడ్వాన్స్ కడితేనే పాఠ్య పుస్తకాలు
- ఫీజు కట్టలేక కుదేలవుతున్న సామాన్యుడు
- జాలి లేని కసాయి యాజమాన్యాలు
- పట్టించుకోని విద్యా శాఖ అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తెలంగాణలో ప్రభుత్వం మారింది మాకు మంచి రోజులు వచ్చాయి . విద్యను కొనలేక , ఒత్తిడిని తట్టుకోలేక విలువైన విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నా ప్రభుత్వ విద్యా శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .కార్పొరేట్ పాఠశాలలపై నిఘా ఎక్కడని ప్రశ్నిస్తున్నారు .ప్రభుత్వం కొత్తగా రావచ్చు కానీ అధికారులు పాతవారే కదా సూటిగా నిలదీస్తున్నారు . వేడుకుంటున్నారు

**- ప్రైవేటు పాఠశాల స్కూళ్ల దందా ..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలో విద్య పేరుతో నిలువు దోపిడీ చేసే దందా నిరంతరాయంగా నడుస్తోంది . కనీసం కాస్త వ్యవధి ఇవ్వమని వేడుకున్నా కూడా కనికరించడం లేదని భాదిత విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అంతేగాక పుస్తకాలతో పాటు యూనిఫామ్ మా వద్దనే కొనాలి .. అంటూ తల్లిదండ్రులపై పెను భారాన్ని మోపుతున్నారు . దీంతో తమ పిల్లలు ఇబ్బంది పడతారని భావించి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక వడ్డీకి అప్పులు చేసి మరీ చెల్లిస్తున్నారు . ఫీజులు సకాలంలో చెల్లించని విద్యార్థులు ఆ విద్యా సంవత్సరం చదువు కోల్పోతున్నారు . ఈ బాధలు బయటకు చెప్పుకోలేక లోలోపలే వారు కుమిలిపోతున్నారు సున్నితమైన మనస్సు కలిగిన కొందరు విద్యార్థుల ఆత్మహత్యలకు కన్న తల్లితండ్రులకు తీరని కడుపు కోత మిగులుతోంది . రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ప్రైవేటు, పాఠశాలల్లో ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు ఏటేటా భారీగా మారుతున్నాయి. పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రత్యేక గుర్తింపు, ఇంటర్నేషనల్ పాఠశాలలు ఇష్టరాజ్యంగా ఫీజులు పెంచుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరంలో కొన్ని పాఠశాలలు ఏకంగా 25 శాతం వరకు ఫీజులు పెరిగాయి. కొన్ని పాఠశాలలు 40-50 శాతం భారం మోపుతున్నాయి. ఇప్పటికే చాలా విద్యా సంస్థల యాజమాన్యాలు కొత్త ఫీజుల వివరాలను




తల్లిదండ్రులకు తెలియజేసాయి .మరికొన్ని స్కూళ్లు పెంచిన ఫీజుల వివరాలను కూడా వెల్లడించకుండా విద్యార్థుల తల్లిదండ్రులను పీడిస్తూ వసూలు చేస్తున్నారు .

**- జాలి లేని కసాయి యాజమాన్యాలు..**

రాష్ట్రంలోని వందలాది ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు జాలి లేని కసాయి తనం ప్రదర్శిస్తున్నాయి .జేబులు నింపుకునేందుకు ఎగబడుతున్నాయి .ఆర్థికంగా లేని పేద వారు తమ పిల్లల చదువుల కోసం అప్పులు చేసైనా చదివించడంబాధాకరం. తమ పిల్లల బంగారుభవిష్యతు కోసం భూములు, ఆస్తులుసైతం అమ్ముకునే తల్లిదండ్రులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు .ప్రతి సంవత్సరం పాఠశాలల యాజమాన్యాలు 15 శాతం నుంచి 50 శాతం వరకు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు .ప్రతి సంవత్సరం ఫీజులకు తోడు పుస్తకాలు,యూనిఫాం, బెల్ట్, టై, ఐడెంటిటీ కార్డు,స్టేషనరీ సామగ్రి పేరుతో అదనంగా రూ.10వేలకు పైగా గుంజేస్తున్నారు .ఇందులో కూడా అధికంగా లాభాలు వచ్చేలా చూసుకుంటున్నారు .ఇదంతా కూడా వ్యాపారంలో ఒక భాగంగా మారిపోయింది . ఇక కొత్తగా అడ్మిషన్ తీసుకోవాలంటే పాఠశాలను బట్టి రూ. 2 వేల నుంచి 5వేల వరకు లాగేస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మధ్యమధ్యలో వివిధ కల్చరల్ యాక్టివిటీస్, పార్టీల పేరుతో అదనంగాడబ్బులు వసూలు చేస్తున్నాయి .ఇకవీటికి తోడుగా వ్యాన్ ఫీజుల లెక్క వేరే.ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు ఎవ్వరి పనుల్లో వారు బిజీగా ఉండడంతో పిల్లలను తప్పనిసరిగా స్కూల్ బస్సుల్లోనే పంపిస్తున్నారు. దూరాన్ని బట్టి సంవత్సరానికి రూ.6 వేల నుంచి 12 వేలకు పైగా వ్యాన్ ఫీజులు వసూలుచేస్తున్నారు. ఇక కార్పొరేట్ స్కూళ్లల్లో పైఫీజులన్నీ మరింత అదనంగా ఉంటాయనిగుర్తించాలి.




**ఫీజులు ఫుల్... సౌకర్యాలు నిల్..**

అనేక పాఠశాలల్లో కనీస నిబంధనలుపాటించడం లేదు. ఇరుకు గల్లీల్లో బిల్డింగ్స్ అద్దెకు తీసుకుని చిన్నచిన్న గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. టాయిలెట్స్ , తాగునీటి వసతి కల్పించడంలో విఫలమవుతున్నారు .విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణాలు కనీసం కన్పించడం లేదు. ఈ లోపాలకు తోడుఅధిక ఫీజులు, నాణ్యమైన విద్య అందించకపోవడం లాంటి తతంగాలు నడుస్తున్నాయి .

**- పట్టించుకోని విద్యాశాఖ...**

ఇక రకరకాల ఫీజుల పేరుతో చేస్తున్న దోపిడీపై ప్రశ్నించేందుకు ఎవ్వరూ సాహసించడం లేదు. విద్యాశాఖ అధికారులు తూతూ మంత్రంగా నిబంధనలు పాటించాలని పత్రికాప్రకటనలు చేయడమే తప్పా సీరియస్గా పాఠశాలలపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదు .ఇక ప్రతి సంవత్సరంప్రైవేటు పాఠశాలల నుంచి విద్యా శాఖ అధికారులకు లక్షల్లో మామూళ్లు అందుతున్నాయని, అందుకే ప్రైవేటుపాఠశాలల వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రైవేటుపాఠశాలల్లో 90 శాతం స్కూళ్లునిబంధనలను పాటించడం లేదు .ఇక పలు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ నాణ్యమైన విద్యను అందించడం లేదనే విమర్శలువ్యక్తమవుతున్నాయి.

అర్హత లేనిఉపాధ్యాయులతో విద్యబోధనకొనసాగిస్తున్నారనే ఆరోపణలువస్తున్నాయి . ప్రైవేట్,కార్పొరేట్ స్కూళ్ల విషయంలో పలు నిబంధనలు విధించారు. పాఠశాలల్లోలాభదాయక వ్యాపారాలు చేయొద్దని,పుస్తకాలు, స్టేషనరీ తదితర సమగ్రిని లాభాలకు అమ్ముకోవద్దని తదితర నిబంధనలు ఉన్నాయి . ఈ నిబంధనలని రాష్ట్రవ్యాప్తంగా కచ్చితంగా అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులుకోరుతున్నారు. అంతేకాక అధిక ఫీజులు వసూలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్లు విన్పిస్తున్నాయి. ఏటికేడు ఫీజులు పెంచుతున్నారే తప్ప అదుపులో మాత్రం ఉండడం లేదని, ఇలాగైతే పేద,మధ్య తరగతి వర్గాల ప్రజలు ఏం చేయాలని ప్రశ్నిస్తున్నారు

**- నియంత్రణ ఏది?**

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఫీజులు ఏ క్లాస్ కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి. కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు .ఫీజులు వసూలుతోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు. ఇలా రకరకాల పేర్లతో కార్పొరేట్ పై తలిదండ్రుల ఆశన్నే కాసుల రూపంలో మార్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే మునుగుతా వేచి చూడాలి.

**- నిబంధనలకు నీళ్ళు**

ప్రైవేటు పాఠశాలలుగానీ, హాస్టళ్లుగానీ ఒకటి, రెండు చోట్ల మినహా నిబంధనల ప్రకారం నడవడం లేదు. పాఠశాలలకు మైదానాలు ఉండవు, రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు. అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు. రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు. చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు. ఉన్నా నామమాత్రమే. పాఠశాలలే కాదు హాస్టల్లో కూడా సరైన వస్తువులు లేకుండా నిర్వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.




# మట్టిలో మాణిక్యం




**కల్వకుర్తి,ఏప్రిల్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామ విద్యార్థి ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో చదువుకొని ఇంటర్ ఫలితాలలో973 సాధించిన విద్యార్థి జయంత్ సాగర్.

# చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభ

-కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి
-జి. ప్రేమలతా రెడ్డి, ఆకుల కుమార్

**రఘునాథపల్లి: ఏప్రిల్,22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
చరిత్రలో నిలిచి పోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా నాయకులు గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్ లు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భివృద్ధి చేశాడని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగు నీటి ప్రాజెక్టులు, నూతన జిల్లాల ఏర్పాటు, నూతన కలెక్టరేట్ భవనాల నిర్మాణం, రుణమాఫీ, రైతు బంధు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్



కిట్టు లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశాడని చెప్పారు. ఎన్నికల ముందు అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను విస్మరించి, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కాంగ్రెస్ విస్మరించిందని అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, గులాబీ సైనికులు ప్రతి గడప గడప కు వివరించాలని పిలుపు నిచ్చారు. ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. మండలం నుండి 5వేలకు పైగా జనాలు సభకు తరలివెళ్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు, మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్, మండల కోఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనెముంత యాకస్వామి గౌడ్, నాయకులు గూడ కిరణ్, బండి కుమార్, కుర్ర కమలాకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, ఎడ్ల బాలరాజు, రాజేందర్ నాయక్, సీనద్రి, బాల్నే పర్శరాములు, ముప్పిడి సాంబ తదితరులు పాల్గొన్నారు.